క్లుప్తంగా

వర్షం కోసం ప్రత్యేక పూజలు



పూజల్లో పాల్గొన్న భక్తులు

పెద్దవడుగూరు : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ వాసులు గురువారం వర్షం కోసం సుంకులమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోతులయ్య స్వామి విగ్రహం చుట్టూ గోడ కట్టి 101 బిందెల నీరు పోసి ఉప వాస దీక్ష చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి కాయ,కర్పూరం సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

ప్రభుత్వాస్పత్రుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు



మాట్లాడుతున్న ఎంపీపీ సునీత

బుక్కరాయసముద్రం: ప్రభుత్వాస్పత్రుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని అసుపత్రి కమిటీ చైర్‌పర్సన్, ఎంపీపీ సునీత పేర్కొన్నారు. గురువారం కొర్రపాడులో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె రికార్డులు పరిశీలించి వైద్య సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. పేదలకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలన్నారు. ఆసుపత్రిలో కాన్పు కోసం వచ్చిన నీలారెడ్డిపల్లి గ్రామానికి చెందిన శృతితో ఎంపీపీ మాట్లాడారు. డాక్టర్ శ్రీహర్ష డాక్టర్ వినోద్, ఎంపీడీఓ విజయభాస్కర్, కొర్రపాడు సర్పంచ్ కామాక్షి, వైఎస్సార్ సీపీ నాయకులు భాస్కర్ రెడ్డి, నాగ, కేకే అగ్రహారం సర్పంచ్ భాగ్యమ్మ, ఈఓఆర్డీ దామోరమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జోరుగా ఎన్నికల ప్రచారం



రెడ్డిగుడిసెలలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

యాడికి: వార్డు ఉప ఎన్నికల ప్రచారం మండలంలో జోరుగా సాగింది. గురువారం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు యాడికి 19వ వార్డులోని చంద్రాయుని పల్లె, రెడ్డివారి గుడిసెలు, రామన్న గుడిసెలు, పిన్నేపల్లె గ్రామాల్లో విస్తృతంగా తన అనుచరులతో కలిసి ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ మద్దతుతో పోటీ చేసిన శ్రీరాములును గెలిపించాలని ఓటర్లను కోరారు. రాయలచెరువు 12వ వార్డు సభ్యుడిగా పోటీలో ఉన్న మొక్కల రేవతికే మీ ఓటు వేసి గెలిపించాలని రాయలచెరువు వైఎస్సార్‌సీపీ నాయకుడు నాగేష్ తన అనుచరులతో కలిసి రాయలచెరువు, కూర్మాజీ పేట, రామారాజుపల్లె ప్రచారం చేశారు. యాడికి ఉప సర్పంచు కాసా చంద్ర మోహన్, ఎంపీటీసీలు వెంకటనాయుడు, నాగరాజు, నాయకులు రషీద్, రవికాంత్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

'నోటీసులు ఇవ్వకుండానే పేర్లు మార్చారు'



భూమి పత్రాలను చూపిస్తున్న బాధిత రైతులు

బుక్కరాయసముద్రం: ఏళ్ల తరబడి తమ పేరుపై ఉన్న ఉన్న భూములను రెవెన్యూ అధికారులు వేరే వ్యక్తుల పేర్లపై మార్చేశారని చెన్నంపల్లి గ్రామం రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు తెలిపిన వివరాలు.. చెన్నంపల్లి గ్రామానికి చెందిన మారెక్క భర్త ఆదినారాయణ సర్వే నెంబర్ 546-3లో 2.50 ఎకరాల భూమి ఉంది. వీటిలో సాకే శివమ్మ భర్త సాకే కొత్త రాయుడు పేరు మీద 1.55 ఎకరాలు ఆన్‌లైన్‌లోకి ఎక్కించారు. అదే విధంగా ఉడుముల ఆదిలక్ష్మి భర్త రాజు, సర్వే నెంబర్ 544-2లో 2.50 ఎకరాలు భూమి ఉండగా వీటిలో రజిని భర్త రంగయ్య పేరుమీద 1.35 ఎకరాల భూమిని ఆన్‌లైన్‌లో ఎక్కించారు. ఉప్పర శ్రీనివాసులు తండ్రి నారాయణ సర్వే నెంబర్ 547-3లో 2.50 ఎకరాల భూమి ఉండగా వీటిలో పరిమళ భర్త విశ్వనాథ్‌ల పేరు మీద 1.95 ఎకరాల భూమిని ఆన్‌లైన్‌లోకి ఎక్కించారు. ఈ భూమికి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో తమ పేర్లు మీద పట్టా ఇచ్చారని బాధిత రైతుల వాపోయారు. ఉన్నత అధికారులు స్పందించి తమ పొలాలను తిరిగి ఆన్‌లైన్‌లోకి ఎక్కించాలని కోరారు.

ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ఎంపీ రంగయ్య



మర్తాడులో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే, జొన్నలగడ్డ పద్మావతి, ఎంపీ రంగయ్య, ఆలూరు సాంబశివారెడ్డి



కత్రిమలలో సంక్షేమ లబ్ధిని తెలియజేస్తున్న ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

గార్లదిన్నె: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ఎంపీ తలారి రంగయ్య, ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. గురువారం మర్తాడులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో ఆయా కుటుంబాలకు అందిన లబ్ధిని వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.1.50 లక్షల నుంచి రూ.3 లక్షల పైబడి సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం సాయం అందిస్తోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వలంటీరు, గ్రామ సచివాలయ వ్యవస్థల ద్వారా ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. నవరత్నాల పథకాలతో పేదలకు ఆర్థిక భరోసానిస్తున్నారన్నారు. ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి మరో అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఓటు వేయాలన్నారు. గ్రామంలో సీసీరోడ్లు , విద్యుత్ స్తంభాలు, డ్రైనేజీలు లేవని స్థానిక మహిళలు ఎమ్మెల్యేకు వివరించగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గ్రామంలో సీసీ రోడ్లు నిర్మాణానికి అంచనాలు రూపొందించాలని,విద్యుత్ సమస్య పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తహసీల్దార్ ఉషారాణి ,ఎంపీడీఓ తేజోత్స్న, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ నారాయణరెడ్డి, సర్పంచు వరలక్ష్మి, ఎంపీపీ వెంకటనారాయణ, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, పాలిఏకరి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పరంధామ, జంబులదిన్నె సొసైటీ డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి, ఉప సర్పంచు, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, నాయకులు తాతిరెడ్డి, కృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి, యుగంధర్‌రెడ్డి, ఓబులపతి, సుబ్బు, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే పేదల అభ్యున్నతి

- ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి

పామిడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే పేదల అభ్యున్నతి సాధ్యమని ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి అన్నారు. గురువారం కత్రిమలలో సర్పంచ్ పెమ్మక చంద్రశేఖర్‌రెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, రమణారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, గుంతకల్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డితో కలిసి ఎమ్మెల్యే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వారికి గ్రామస్తులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. గ్రామంలో నాలుగేళ్లుగా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. కత్రిమల గ్రామానికి తారురోడ్డు వేయించాలని గ్రామస్తులు కోరారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. గ్రామానికి చెందిన నరసింహులు కుమార్తె వివాహానికి ఎమ్మెల్యే రూ.10 వేలు ఆర్థికసాయం అందించారు.

99 శాతం హామీల అమలు

ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాసంకల్పయాత్రలో ఇచ్చిన హామీల్లో 99 శాతం హామీలను నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్లుగా పాలన సాగిస్తున్నారన్నారు. ప్రజలను మభ్యపెట్టి అధికారం దక్కించుకోవడానికి టీడీపీ అధినేత చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు పవన్‌కల్యాణ్ చేస్తున్న డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. సీఎంగా చంద్రబాబు ప్రజలకు ఏ మేలు చేసిందీ లేదన్నారు. ఆయన హయాంలో ప్రజలు గుర్తుపెట్టుకొనేలా ఏ ఒక్క పథకం లేకపోవడమే ఇందుకు తార్కాణమన్నారు. అధికారం కోసం మోసపూరిత హామీలు ఇస్తున్న బాబును, సినీ డైలాగ్‌లతో మాటల గారడి చేస్తున్న పవన్ ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. సచివాలయ వ్యవస్థతో గ్రామస్వరాజ్యం సాధించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్తున్న వైఎస్ జగన్‌ను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ పామిడి, గుత్తి మండల ఇన్‌చార్జ్‌లు సీబీ జానకిరామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ కే నారాయణరెడ్డి, ఓసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కుమ్మెత లక్ష్మి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూదన్‌రెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ సునీల యాదవ్, రూరల్ సచివాలయాల కన్వీనర్ ఎం కుమార్‌రెడ్డి, బోయ రామచంద్ర, అనుంపల్లి సూరి, అబ్దుల్‌రజాక్, అబుసాలేహా, షెక్షావలి, వెంకటగుప్తా, మహేశ్వర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, లేపాక్షిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

గార్లదిన్నె: రీ సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తహసీల్దార్ ఉషారాణి పేర్కొన్నారు. గురువారం బూదేడులో రెవెన్యూ అధికారులు రీ సర్వేపై గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ శుక్రవారం నుంచి గ్రామంలో భూ సర్వే చేస్తామన్నారు. భూ సర్వేతో భూ సమస్యలు, రస్తా వివాదాలు తొలగిపోతాయన్నారు. గ్రామంలో జరిగే భూ సర్వేకు రైతులు సహకరించాలన్నారు. సర్వే సమయంలో ఎటువంటి అభ్యంతరాలు ఉన్నా రీసర్వే డీప్యూటీ తహసీల్దార్‌కు అప్పీల్ చేసుకోవచ్చునన్నారు. సర్పంచు శివాంజనేయులు, మండల సర్వేయర్ శ్యామల, రెవెన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

సచివాలయం, అర్బన్ హెల్త్ సెంటర్ తనిఖీ

గుత్తి: మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు సచివాలయం, జంగాల కాలనీలో నిర్మాణంలో ఉన్న వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్లను గురువారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు తనిఖీ చేశారు. అర్బన్ హెల్త్ సెంటర్‌ను నిర్దేశించిన గడువు లోగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ రంగయ్య, బిల్లు కలెక్టర్ చంద్ర, ఏఈ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఘర్షణలో ఇద్దరికి గాయాలు

గుత్తి: పట్టణంలోని అన్నపూర్ణ హోటల్ సమీపంలో ఓ అంగడి వద్ద గురువారం జరిగిన ఘర్షణలో ఇద్దరికి గాయాలయ్యాయి. వివరాలు.. మస్తాన్ అనే యువకుడు అంగడిలో పని చేస్తుడంగా ఆది అనే యువకుడు అంగట్లో సరుకులు దించాడు. ఓచర్లు ఇవ్వాలని మస్తాన్ ఆదిని అడగ్గా నిరాకరించాడు. దీంతో ఇద్దరి మధ్యమాటామాటా పెరిగి ఘర్షణపడ్డారు. ఘటనలో ఇద్దరికీ గాయాలయ్యాయి.

జగనన్న ప్రభుత్వంపై ప్రజలకు భరోసా



స్థానికులతో సమస్యలు తెలుసుకుంటున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

యాడికి: ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజలకు భరోసా ఉందని వైఎస్సార్‌సీపీ యువనేత కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం దైవాలమడుగు గ్రామంలో పర్యటించారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందించిన పథకాలను తెలియజేయడంతోపాటు సమస్యలపై ఆరా తీశారు. అన్ని వీధుల్లో మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. అంతకు మునుపు రామరాజుపల్లెలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త బాలయ్య భార్య రత్నమ్మను పరామర్శించారు. ట్రాక్టర్ ప్రమాదానికి గురై చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న టి. కొత్తపల్లెకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు చితంబరిచౌదరి కుమారుడు కేశవ నాయుడు ఆరోగ్యంపై ఆరా తీశారు. సర్పంచు పద్మనాభరెడ్డి, వార్డు సభ్యుడు రామచంద్రారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, సీనియర్ నాయకులు బాలా రమేష్‌బాబు, భోగాతి బ్రహ్మానందరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు రామచంద్రారెడ్డి, నాయకులు కొట్టే వెంకటరామిరెడ్డి, చంద్రనారాయణరెడ్డి, తిరుమలరెడ్డి, కొట్టే జయరామిరెడ్డి, బలరాముడు, రామ్మోహన్, జయరామిరెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి బాచుపల్లి యువకులు



వైఎస్సార్‌సీపీలో చేరుతున్న బాచుపల్లి జంగాలకాలనీ యువకులు

గుత్తి: టీడీపీ వ్యూహం బెడిసికొట్టింది. అసత్యాలు చెప్పి వైఎస్సార్‌సీపీ యువకులను బుధవారం టీడీపీలో చేర్చుకున్నారు. అయితే టీడీపీ నాయకుల నిజ స్వరూపం తెలుసుకున్న వారు 24 గంటల్లో తిరిగి సొంతగూటికి చేరుకున్నారు. వివరాలు.. గత బుధవారం బాచుపల్లి జంగాలకాలనీకి చెందిన సుమారు 90 మంది యువకులు గుత్తిలోని టీడీపీ నేత వెంకట శివుడు యాదవ్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. అయితే టీడీపీలో చేరిన జంగాల కాలనీ యువకులు సర్పంచు రమేష్‌నాయుడు, సచివాలయ కన్వీనర్ కృష్ణమనాయుడు , గుత్తి పట్టణ కన్వీనర్ పీరా వద్దకు వచ్చి తాము టీడీపీలో చేరి తప్పు చేశామని తిరిగి వైఎస్సార్ సీపీలో చేరుతామని చెప్పారు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం ఆర్అండ్‌బీ బంగ్లాలో సుమారు 90 మంది బాచుపల్లి జంగాల కాలనీ యువకులు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ సర్పంచు రమేష్ నాయుడు, సచివాలయ కన్వీనర్ కృష్ణమనాయుడు, కన్వీనర్ పీరా కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ తాము ఎప్పటికీ వైఎస్సార్‌సీపీలో నే ఉంటామన్నారు. 2024లో తిరిగి వైఎస్సార్ సీపీ ఘన విజయం సాధించడం తథ్యమన్నారు. పార్టీ గెలుపు కోసం సైనికుల్లా పని చేస్తామన్నారు. ఇక మీదట ఏ పార్టీ నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మమన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వాల్మీకి శివ, వరదరాజులు, వెంకటసుబ్బయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి గురుప్రసాద్‌యాదవ్, పట్టణ సచివాలయ కన్వీనర్ రంగస్వామి, సీనియర్ నాయకులు సునీల్, అబ్దుల్, మల్లికార్జున, లాలూ నాయక్, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల పెంపకం లాభదాయకం



గొర్రెల కాపర్లకు శిక్షణ పత్రాలను అందజేస్తున్న పశుసంవర్థక శాఖ అధికారులు

శింగనమల: గొర్రెల పెంపకంలో యాజమాన్య పద్ధతులు అవలంబిస్తే అధిక లాభాలు పొందవచ్చని రెడ్డిపల్లి ప్రాంతీయ పశు సంవర్థక శాఖ శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ డాక్టర్. రామచంద్రారెడ్డి, గొర్రెల కాపరుల శిక్షణ కేంద్రం, ప్యాపిలి సహాయ సంచాలకుడు డాక్టర్. రామసుబ్బారెడ్డి తెలిపారు. గురువారం శింగనమలలోని ప్రాంతీయ పశువైద్యశాలలో గొర్రెల పోషణ, సంరక్షణ, యాజమాన్య పద్ధతులపై గొర్రెల పెంపకందారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గొర్రెల నుంచి పిల్లలకు వచ్చే వ్యాధులు, వాటికి తీసుకోవల్సిన నివారణ చర్యలను పవర్ పాయింట్ ద్వారా తెలియజేశారు. గొర్రెలకు ఎప్పుటికప్పుడు టీకాలు వేసుకోవాలని వివరించారు. సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే గొర్రెలను అధిక ధరలకు విక్రయించుకోవచ్చునని తెలిపారు. అనంతరం గొర్రెల పెంపకందారులకు శిక్షణ పత్రాలను అందజేశారు. గొర్రెల కాపరుల శిక్షణ కేంద్రం (ప్యాపిలి) ఉపసంచాలకులు డాక్టర్ . శాంతయ్య, శింగనమల సహాయ సంచాలకుడు డాక్టర్. పద్మనాభం, సిబ్బంది రజియా బేగం, ప్రసన్న, ప్రశాంతి, రంగనాయకమ్మ, నారాయణస్వామి, మునీంద్ర, వెంకటేష్, జగదీష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

టోల్‌ప్లాజా సిబ్బందిపై దాడి

పెద్దపప్పూరు: చీమలవాగుపల్లి సమీపంలోని(జోడి ధర్మాపురం) హైవే వద్ద టోల్‌ప్లాజా సిబ్బందిపై గురువారం సాయంత్రం దాడి జరిగింది. బాధితుల వివరాల మేరకు..తాడిపత్రి నుంచి వస్తున్న ఓ లారీ టోల్‌ప్లాజా వద్దకు చేరుకుంది. ఫాస్టాగ్ సర్వర్‌లో సమస్య ఉందని, 10 నిమిషాలు వేచి ఉండాలని టోల్‌ప్లాజా సూపర్‌వైజర్ కార్తీక్ లారీ డ్రైవర్‌కు తెలియజేశాడు. ఈక్రమంలో మాటామాట పెరిగి ఘర్షణకు దిగారు. ఘటనలో లారీ డ్రైవర్, సూపర్‌వైజర్‌తోపాటు మరో ఇద్దరికి గాయాలయ్యాయి. వారిని తాడిపత్రి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

జూదరుల అరెస్టు

యాడికి: నిట్టూరు శివారులో 9 మంది జూదరులను సాయంత్రం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. నిందితుల నుంచి రూ.34,500 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.

పోలీస్‌స్టేషన్ తనిఖీ

శింగనమల: స్థానిక పోలీస్‌స్టేషన్‌ను డీఎస్పీ వెంకటశివారెడ్డి గురువారం తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. పాత కేసుల వివరాలను ఆడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. జూలకాల్వకు చెందిన వారు ఎస్సీ, ఎస్టీ కేసు కోసం కొద్ది రోజుల క్రితం ఫిర్యాదు చేశారని, దీనిపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సీఐ అస్రార్‌బాషా, ఏఎస్ఐ చితంబరప్ప ఉన్నారు.

ఎస్ఐ బాలకృష్ణయ్య బదిలీ

శింగనమల: స్థానిక పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా పని చేస్తున్న బాలకృష్ణయ్య తిరుపతి వెస్ట్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీఅయ్యారు. ఆయన స్థానంలోకి ఎవరినీ నియమించలేదు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

గార్లదిన్నె: క్రిష్టాపురంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను గురువారం రాత్రి పట్టుకున్నట్లు ఎస్ఐ సాగర్ పేర్కొన్నారు. కొప్పలకొండకు చెందిన అనిల్‌కుమార్ అనే వ్యక్తి పెన్నా నది నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తుంటే పట్టుకొని కేసు నమోదు చేశామన్నారు. మండలంలో అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవన్నారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలి

తాడిపత్రి: విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్ చేశారు. పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రాన్ని రక్షించుకుందాం దేశాన్ని కాపాడుకుందాం అన్న నినాదంతో సీపీఐ ఏపీ రాష్ట్ర సమితి ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 8 వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర తలపెట్టామన్నారు. అందరు సీపీఐ నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాలు, ప్రచార జాతను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

డ్వాక్రా మహిళల ఆర్థికాభివృద్ధే జగనన్న లక్ష్యం

- ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి



ఆర్‌పీలకు చీరలు అందిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్, చైర్‌పర్సన్ భవాని

గుంతకల్లుటౌన్: డ్వాక్రా మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి తెలిపారు. గురువారం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, రామలింగప్ప దంపతుల సౌజన్యంతో మెప్మా ఆర్‌పీలు-72 మందితో పాటు సీఓలకు ఏకరూప చీరలను ఎమ్మెల్యే అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదరిక నిర్మూలనే లక్ష్యంగా జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను డ్వాక్రా మహిళలు, ప్రజలకు వివరించాలన్నారు. నియోజకవర్గం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రూ.వందల కోట్లతో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. సీఎం జగన్‌ను అక్కచెల్లెమ్మలు నిండుమనస్సుతో ఆశీర్వదించాలని ఆయన కోరారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మైమూన్, అసిస్టెంట్ కమిషనర్ లావణ్య, కౌన్సిలర్లు నీలావతి, కుమారి, నాగరత్న, దర్గాచెనమ్మ, సుధాకర్, చాంద్‌బాషా, కోఆప్షన్‌సభ్యులు ఫ్లయింగ్‌మాబు, నూర్‌నిజామి, మెప్మా టీపీఆర్‌ఓ మోహన్, సీఎంఎం.భవాని, సీఓలు మధు, రామాంజి, వనజ, అంజనా, మనోప్రియా, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ అంటే అంత అలుసా?

- సర్వసభ్య సమావేశంలో అధికారులపై జెడ్పీటీసీ మండిపాటు



పీఆర్ ఏఈ నరేంద్రను ప్రశ్నిస్తున్న జెడ్పీటీసీ భోగతి ప్రతాప్‌రెడ్డి

యల్లనూరు: వెన్నపూసపల్లి ఎంపీటీసీ లక్ష్మిదేవి అంటే మీకు అంత అలుసుగా కనిపిస్తున్నారా..... ఆమెకు వర్కులు మంజూరు చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని జెడ్పీటీసీ భోగతి ప్రతాప్ రెడ్డి అధికారులపై మండిపడ్డారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గంగాదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. అధికారులు ఆయా శాఖల ప్రగతిని చదివి వినిపించారు. ఈసందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ 10 ఎంపీటీసీల్లో 9 మందికి పనులు మంజూరు చేసిన అధికారులు వెన్నపూసపల్లి ఎంపీటీసీకి ఎందుకు మంజూరు చేయలేదని పంచాయతీరాజ్ జేఈ నరేంద్ర, ఎంపీడీఓ వీరరాజును ప్రశ్నించారు. రూ.80 లక్షల నిధులున్నాయని, వాటితో ఎంపీటీసీలందరికీ పనులు మంజూరు చేస్తామని ఎంపీడీఓ చెప్పారు. రాత్రి 7 గంటల సమయంలో యల్లనూరుకు బస్సు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీ తిమోతి ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజరు నందినిని కోరారు. వైస్ ఎంపీపీ రంగయ్య, కోఆప్షన్ మెంబర్ బషీర్, సొసైటీ అధ్యక్షుడు కిరణ్, ఎంపీటీసీలు లక్ష్మిదేవి, రమాదేవి, సర్పంచులు రామాంజులరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నాగరాజు, డిప్యూటీ తహసీల్దారు శ్వేత, ఏఓ రామకృష్ణ, సీడీపీఓ భారతి, ఏపీఎం ముత్యాలప్ప, వైద్యులు లోకేష్, ఏపీఓ షబ్బీర్‌బాషా, ఆర్‌డబ్ల్యూఎస్ వర్కు ఇన్‌స్పెక్టర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయండి

పెద్దవడుగూరు : మండలంలోని జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని తహసీల్దార్ నాగభూషణ, ఎంపీడీఓ కుళ్లాయిస్వామి, హౌసింగ్ ఏఈ నెట్టికంటయ్య పేర్కొన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్దిదారులు త్వరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. జగనన్న కాలనీల్లో మౌళిక వసతులను కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దన్నారు. బిల్లులు త్వరగా మంజూరు చేయడానికి జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

పామిడి: ఎద్దులపల్లి గ్రామానికి చెందిన సుంకన్న గురువారం పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఎద్దులపల్లి పీహెచ్‌సీలో ప్రథమ చికిత్స చేయించి అనంతపురం సర్వజనాస్పత్రికి తరలించారు. ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ఆత్మహత్యకు యత్నించినట్లు తెలుస్తోంది.

ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయండి



యాడికిలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ అలెగ్జాండర్, ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి

పుట్లూరు: చెర్లోపల్లి 1వ వార్డు ఉప ఎన్నికల నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు చేయాలని ఎంపీడీఓ యోగానందరెడ్డి సిబ్బందిని ఆదేశించారు. ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ఈ నెల 19న నిర్వహించే చెర్లోపల్లి 1వ వార్డు ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ 1వ వార్డు పరిధిలో 146 మంది ఓటర్లు ఉండగా శనివారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు పోలింగ్, మధాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ఉంటుందన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. ఎస్ఐ దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

యాడికి: యాడికి 19 వార్డు మెంబర్ , రాయలచెరువు 12వ వార్డు మెంబర్ స్థానానికి ఈ నెల 19న వార్డు ఉప ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. గురువారం ఆయా పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ అలెగ్జాండర్, ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి పరిశీలించారు. యాడికి ఉన్నత పాఠశాలలోని 12ఎ, 12బి, రాయలచెరువులోని నం:1 ప్రాథమిక పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించడంతోపాటు సౌకర్యాలపై ఆరా తీశారు.

పోలింగ్ సిబ్బందికి శిక్షణ

గుత్తి రూరల్: పంచాయతీ వారు ఉప ఎన్నికల పోలింగ్ సిబ్బందికి గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో శిక్షణ ఇచ్చారు. శిక్షకుడు శ్రీధర్‌గౌడ్ రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. మండలంలోని లచ్చానుపల్లి, ధర్మాపురం గ్రామాల్లో ఒక్కో వార్డుకు ఉప ఎన్నిక శనివారం జరగనుంది. ఈ నేపథ్యంలో పోలింగ్ రోజు సిబ్బంది పాటించాల్సిన నియమాలు, నిబంధనలను శిక్షకుడు వివరించారు. పోలింగ్ ముగిసిన వెంటనే బ్యాలెట్ బాక్సులు భద్రం చేయాల్సిన విషయాలను తెలియజేశారు. కార్యక్రమంలో గుత్తి ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శివాజీరెడ్డి, పీఆర్ ఏఈ మహేష్ నాయక్, పామిడి ఈఓఆర్డీ శశికళ, ఎంఈఓ రవినాయక్ పాల్గొన్నారు.

దుకాణాలపై అధికారుల దాడులు

యాడికి: మండలంలోని పలు దుకాణాలపై తూనికల కొలతలు, ఫుడ్ సేఫ్టీ అధికారులు గురువారం సాయంత్రం దాడులు నిర్వహించారు. మండల కేంద్రంలోని గోపినాథ్ దుకాణంలో 20 కేజీల కంది బ్యాళ్ల బ్యాగు తక్కువ తూకం ఉండటంతో రూ 20 వేల జరిమానా విధించామని తూనికల కొలతల అధికారి శంకర్ తెలిపారు. అంతకుమునుపు ఫుడ్‌సేఫ్టీ అధికారులు రాయలచెరువులోని నాగరాజు దుకాణంలో పలు వస్తువుల నమూనాలు తీసుకున్నారు.